ప్రజాశక్తి
ఆదివారం 5 జనవరి 2025 | 5 | శ్రీ సత్యసాయి

రొద్దంలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న మంత్రి సవిత

సమస్యల వలయంలో .. ఇండస్ట్రియల్ పార్కు

- విద్యుత్ అంతరాయం
- సరైన రహదారి సౌకర్యం కరువు
- నీటి వసతి అదే తీరు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమ ఏర్పాటు చేస్తే అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయని భావించి పరిశ్రమలను ఏర్పాటు చేస్తారు. అదే తీరులో రాప్తాడు మండలంలోని ఇండస్ట్రియల్ ఎంఎస్ఎంఇ పార్కులోనూ అనేక మంది అవుత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలను ఏర్పాటు చేశారు. తీరా చూస్తే అక్కడ సరైన మౌలిక వసతుల్లేవు. విద్యుత్, రహదారి, నీటి వసతి ఏవీ సక్రమంగా లేవు. దీంతో అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసిన వారు సమస్యల వలయంలో చిక్కుకుని కొట్టుమిట్టాడే పరిస్థితి నెలకొంది.

రాప్తాడు మండలంలో ఎంఎస్ఎంఇ పార్కును 50.12 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. 319 ప్లాట్లు ఇక్కడ ఏర్పాటు చేశారు. ఇందులో 231 ప్లాట్లు కేటాయింపులు జరిగాయి. తక్కినవి జరగాల్సి ఉంది. మౌలిక సదుపాయల కల్పనకు ఎపిఐఐసి ఎనిమిది కోట్లు కేటాయించింది. ఈ పార్కును అప్పటి ఎపిఐఐసి ఛైర్మన్‌గా ఉన్న మెట్టుగోవిందరెడ్డి స్వయంగా పరిశీలించి అభివృద్ధి చేస్తున్నట్టు కూడా ప్రకటించారు. ఇంత వరకు అక్కడ అన్నీ రకాల వసతుల కల్పన జరగలేదు. పరిశ్రమలకు ప్రత్యేకంగా విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి ఉంటుంది. కాని ఈ పార్కును వ్యవసాయ విద్యుత్ లైన్‌నే ఇవ్వడంతో ఎప్పుడు కరెంటు పోతుందో... ఎప్పుడు ఉంటుందో తెలియకుండా ఉంది. ఒక్కోసారి ఉన్నట్టుండి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండటంతో ఉత్పత్తి మధ్యలో యంత్రాలు ఆగిపోవడం వల్ల నష్టం వాటిల్లుతోందని పారిశ్రామిక యజామన్యాలు విచారం వ్యక్తం చేస్తున్నాయి. సరైన రహదారి సౌకర్యం కూడా దీనికి లేదు. దీంతో సరుకు రవాణాలోనూ ఇబ్బందులు తలెత్తుతూనే ఉన్నాయి. ప్రధాన రోడ్డు నుంచి ఇండస్ట్రియల్ పార్కులోకి వాహనాల రాకపోకలకు రహదారి ఏర్పాటు జరగాల్సి ఉంది. ఇక నీటి వసతి కల్పిస్తామని ఆనాడు హామీనిచ్చారు. ఇప్పటికీ పూర్తి స్థాయిలో నీటి వసతి ఏర్పాటు పనులు పూర్తవలేదు. ప్రభుత్వం అన్నిరకాలుగా అండదండలతో ఉంటుందని భావించి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఇప్పటికీ అవి పూర్తవకపోవడంతో పరిశ్రమల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మౌలిక సదుపాయల కల్పనపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధానంగా విద్యుత్ సౌకర్యమైన ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే అంతరాయం ద్వారా కలిగే నష్టాలను అధిగమించవచ్చునని చెబుతున్నారు.

కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభం

ప్రజాశక్తి-పెనుకొండ,రొద్దం

జిల్లా వ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం శనివారం ప్రారంభం అయ్యింది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేస్తోంది. ఆయా కళాశాలల్లో ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్ని మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. పెనుకొండ పట్టణం, రొద్దం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎంపీ బికె.పార్థసారధి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఐదేళ్లపాటు 475 జూనియర్ కళాశాలల్లో 1.48 లక్షల విద్యార్థులను పస్తులు పెట్టాడని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు పస్తులుండకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారని తెలిపారు. ఎంపీ బికె.పార్థసారథి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. రూ.250 కోట్లు ఈ పథకానికి బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరేష్ కృష్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్ వైస్ ప్రిన్సిపల్ నరసింహమూర్తి, సిద్దయ్య పట్టణ పార్టీ కన్వీనర్ శ్రీరాములు, నాయకులు బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, పోతిరెడ్డి, చంద్రకాంతమ్మ, రమణమ్మ పాల్గొన్నారు. రొద్దంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మండల కన్వీనర్ నరహరి, జిల్లా అధికార ప్రతినిధి నరసింహలు, చిన్నప్పయ్య, అశ్వర్థనారాయణ, కంబాలపల్లి సర్పంచి మంజు, వీరంజి, రాగిమేకలపల్లి బాషా, డీలర్ల సంఘం అధ్యక్షులు సిద్దన్నతో పాటు అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా డా॥శ్రీనివాసరెడ్డి

డా॥శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

జిల్లా ప్రభుత్వాసుపత్రి పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి(డిఐఒ)గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆయనకు ఉత్తర్వులు అందాయి. డాక్టర్ శ్రీనివాసరెడ్డి పుట్టపర్తి జిల్లావైద్యాఆరోగ్య శాఖధికారి కార్యాలయంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాల నిర్వహణ ఆరోగ్యకర సమాజానికి నాంది అన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రతి చిన్నారికి వైద్య సిబ్బంది ద్వారా టీకాలు అందించేందుకు కషి చేస్తానని తెలియజేశారు.

నేడు ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రారంభం

రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న హాజరు - రూ.25కోట్లతో నిర్మాణం పూర్తి

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమతమతం అవుతున్న వాహనదారుల కష్టాలు తీరనున్నాయి. పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద రైల్వేగేటుపై కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. ఈ రహదారి ద్వారా ప్రతిరోజూ వేలాది వాహనాలు రైల్వే ట్రాక్ దాటి వెళ్లేవి. ఈ మార్గంపై ప్రతి అర గంటకు రైలు లేదా సరుకు రవాణా రైళ్లు వెళ్తుంటాయి. ఆ సమయంలో గేటువేయడంతో ఇరువైపులా వందలాది వాహనాలు నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. రైలు వెళ్లిన అనంతరం వాహనాలు గేటు దాటడానికి అర గంటకుపైగా సమయం పట్టేది. అంతలోపు మరో రైలు వచ్చేందుకు సిద్ధంగా ఉంటుంది. దీంతో పూర్తిస్థాయిలో వాహనాలు గేటు దాటకముందే గేటు పడే పరిస్థితులు కూడా ఉన్నాయి. కియా పరిశ్రమ ఏర్పడటంతో రైల్వే గేటువద్ద రద్దీ పెరిగింది. ఇదే సమయంలో రైళ్ల సంఖ్య కూడా పెరగడంతో తరచూ గేటువద్ద వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉండేవి.

రూ.25 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం

వాహనదారుల ఇబ్బందులను గుర్తించి 2019లో కేంద్ర ప్రభుత్వం రూ.25 కోట్లతో రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించింది. కరోనా నేపథ్యంలో రెండేళ్ల పాటు బ్రిడ్జి నిర్మాణం పనులు ఆలస్యమయ్యాయి. గుత్తేదారుడు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంతో ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైంది. ఈ బ్రిడ్జిని కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి సోమన్న ఆదివారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర మంత్రి సవిత, ఎంపీ బికె.పార్థసారథితో కలిసి ప్రారంభించనున్నారు.

వాహనదారుల కష్టాలు తీరనున్నాయి

అరవ రుక్మాంగందారెడ్డి

ఎన్నో ఏళ్లుగా బ్రిడ్జి నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న వాహనదారుల కష్టాలు తీరనున్నాయని ఎన్ఎస్‌పిఆర్ కన్‌స్ట్రక్షన్స్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ అధినేత అరవ రుక్మాంగందారెడ్డి తెలిపారు. వాహనదారుల ఇబ్బందులను గుర్తించి కరోనా సమయంలోనూ బ్రిడ్జి నిర్మాణాన్ని ఆపకుండా చేశామన్నారు. ప్రస్తుతం అండర్ పాస్ పనులు చేస్తున్నామని ఆయన తెలిపారు.

సత్యసాయి విమానాశ్రయంలో మెరుగైన భద్రత కల్పిద్దాం : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

అందరి సమన్వయంతో సత్యసాయి విమానాశ్రయంలో మెరుగైన భద్రత కల్పిద్దామని కలెక్టర్ టిఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శనివారం విమానాశ్రయంలో ఎయిర్‌పోర్టు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ ఛైర్మన్ హోదాలో కలెక్టర్ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ విమానాశ్రయంలో భద్రతా పరమైన సమస్యలు తలెత్తినప్పుడు ఏఏ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు, విమానాశ్రయం నిర్వాహకుల మధ్య పరస్పర సహకారం ఉండాలని సమాచార బదిలీతో సమన్వయం చేసుకుంటూ భద్రతా ప్రమాణాలు పెంచాలని సూచించారు. అనంతరం విమానా శ్రయం సిబ్బంది ఏర్పాటు చేసిన పవర్ ప్రజెంటేషన్ వీక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, డైరెక్టర్ వీరరాఘవ గ్రూప్ కమాండ్, విమానాశ్రయం డైరెక్టర్ సాయినాథరెడ్డి, ఆడ్మిన్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో సువర్ణ, డీఎస్పీలు విజయకుమార్, ఎమ్మార్వో అనుపమ, మున్సిపాల్టీ కమిషనర్ ప్రహల్లాద, పి.సుధాకర్, చంద్రనాయక్, బిఎస్ఎన్ఎల్ ప్రతినిధి నవీన్ కుమార్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ ఎస్ఎండి సాదిక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

హిందూపురం : లేపాక్షి మండలం శిరివరం కోడి రంగనాథ స్వామి నూతన ఆలయ నిర్మాణానికి వైసిపి నాయకుడు, మాజీ ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్ నిశ్చల్ తన తండ్రి డాక్టర్ సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ పేరిట రూ.50వేల సాయం అందించారు. ఆలయ కమిటీ ప్రతినిధులకు ఆ మొత్తాన్ని తన నివాసంలో శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో లోకేష్, సజ్జ కంఠప్ప, అశోక్, మంజునాథ్, కిష్టప్ప, నరేష్, నాగరాజు, హనుమంతప్ప, రామయ్య గౌడ్, నర్సిగౌడ్, కిష్టప్ప, తిమ్మారెడ్డి, బాలు పాల్గొన్నారు.

ముగిసిన అయ్యప్పల అన్నదానం

హిందూపురం : పట్టణంలోని బెంగళూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారులకు చేస్తున్న అన్నదాన కార్యక్రమం శనివారంతో ముగిసింది. అన్నదాన కమిటీ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ అయ్యప్ప మాలధారుల అన్నదానం కోసం దాతల సేవలు మరువలేనివన్నారు. అనంతరం విరాళాలు ఇచ్చిన పలువురు దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలోమాజీ మున్సిపల్ ఛైర్మన్ జెవి.అనిల్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టప్ప, అమర్నాథ్, భాస్కర్, కౌన్సిలర్ అయూబ్, కమిటీ సభ్యులు శ్రీకాంత్, చిరంజీవి, ఆటో సంజీవ, కొండయ్య, నారాయణప్ప, రామాంజి, నరసింహులు, హనుమంతు, వెంకటేష్, మంజు పాల్గొన్నారు.

నిత్యావసరాలు వితరణ

హిందూపురం : పట్టణంలోని హెచ్‌డిబి ఫైనాన్స్ ఆధ్వర్యంలో ప్రణామ్ సహస్ర అనాథ ఆశ్రమానికి నిత్యావసర వస్తువులను వితరణగా అందజేశారు. హెచ్‌డిబి ఫైనాన్స్ నిర్వాహకులు జెరిపిటి వేమయ్య, జార్పిశ్ బాషా ఆధ్వర్యంలో రూ.10వేలు విలువజేసే నిత్యావసరాలను ఆశ్రమ నిర్వాహకులు అందించారు.

బెస్ట్ యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన

ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

మండలంలో ఉన్న బెస్ట్ ప్రయివేటు విశ్వవిద్యాలయం ఎదుట విద్యార్థులు శనివారం ఆందోళన చేపట్టారు. విద్యార్థులు మాట్లాడుతూ సెమిస్టర్ పరీక్షలు ముగిసినా యూనివర్సిటీ యాజమాన్యం సెలవులు ఇవ్వడం లేదన్నారు. అంతేకాకుండా ఫీజులు పేరుతో తమను వేధిస్తున్నారని వాపోయారు.

10 నుంచి అందుబాటులోకి జిల్లా విద్యుత్ కార్యాలయం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ఈ నెల 10వ తేదీ నుంచి జిల్లా నూతన విద్యుత్ సర్కిల్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో వస్తుందని ఎస్ఈ ఎం.సురేంద్రబాబు తెలిపారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా నూతన విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీసత్యసాయి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్, ఎస్ఈ ఎం.సురేంద్రబాబు దంపతులు హాజరయ్యారు. ఎస్ఈ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి విడిపోయిన అనంతరం శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్ సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. మొదటి సర్కిల్ కార్యాలయం ఎస్ఈగా తాను రావడం సంతోషంగా ఉందన్నారు. సర్కిల్ కార్యాలయాన్ని సత్యసాయి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్ సహకారంతో దీన జనోద్ధరణ ప్రాంగణంలో ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఓ.శివరాం, కదిరి ఈఈ మోజెస్, డివిజన్ కార్యాలయాల ఇంజినీర్లు, సహాయ ఇంజినీర్లు, ఎడిలు, ఎఈలు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ఫీజు వితరణ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల, పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు ఓరియంటల్ ఉన్నత పాఠశాల విద్యార్థుల పరీక్ష ఫీజు కోసం పిహెచ్ కృష్ణమూర్తి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రూ.10వేలు వితరణ గావించారు. శనివారం ఎంజిఎం ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆ మొత్తాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. విద్యార్థుల విద్యాభివద్ధి కోసం ట్రస్ట్ నిర్వహకులు ఆర్థిక సహకారం అందించడంపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రమణ, ఓరియంటల్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పెన్నోబులం, కష్ణమూర్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ గోపాల్ రావు, కార్యదర్శి సుధీంద్ర, కోశాధికారి లక్ష్మీ, సభ్యులు హెచ్‌ఎం శ్రీనివాసమూర్తి, హెచ్.శ్రీకంఠశాస్త్రి, ఎం.లక్ష్మీనారాయణ, ప్రాణేష్ రావు, విశ్రాంత ఉపాధ్యాయులు సత్యనారాయణ శాస్త్రి, అశ్వర్థప్ప, బాలకంబన్న, వెంకట శివుడు పాల్గొన్నారు.

ముచ్చురామిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని రేగాటిపల్లి పంచాయతీ ముచ్చురామి గ్రామంలో శనివారం కూటమి నాయకులు భూమిపూజ చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. జనసేనపార్టీ నాయకులు చిలకం వెంకటరెడ్డి, జయరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి సత్యకుమార్, టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి సహకారంతో గ్రామ పంచాయతీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, నాయకులు లింగాల ప్రకాష్‌రెడ్డి, అప్పిరెడ్డి, జయరామిరెడ్డి, డి.నాగసుధాకర్‌రెడ్డి, కిష్ట, తాతిరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌కు పులేరు విద్యార్థినులు

ప్రజాశక్తి-గోరంట్ల

మండలంలోని పులేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విదార్థినులు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్(విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన)కు ఎంపికయ్యారని హెచ్‌ఎం ఈశ్వర్‌ప్రసాద్ తెలిపారు. 9వ తరగతి విద్యార్థినులు కావ్యశ్రీ, హర్షిత పుట్టపర్తిలోని సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్‌లో పాల్గొని స్మార్ట్ 'ఎలక్ట్రికల్ సిస్టం' అంశంపై ప్రాజెక్టును ప్రదర్శించారన్నారు. దీంతో వారు రాష్ట్రస్థాయిలో జరిగే సైన్స్ ఫేర్‌కు ఎంపికయ్యారని హెచ్‌ఎంతో పాటు ఎస్ఎంసి ఛైర్మన్ జయపాల్ యాదవ్ అభినందించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు హరినాథ్, సైన్స్ ఉపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఎంసి ఛైర్మన్ జయపాల్ యాదవ్

చేనేతలకు అండగా ఉంటా

ఎమ్మెల్యే కందికుంట

ఎమ్మెల్యే కందికుంటను గజమాలతో సన్మానిస్తున్న చేనేత కులాల ఐక్యవేదిక నాయకులు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ధర్మవరం చేనేత నాయకులు, ఐక్య చేనేత కులాలకు ఎప్పుడూ అండగా ఉంటానని, ఐక్య చేనేత కులాల నాయకులు ఐక్యమత్యంగా ఉంటేనే విజయం సాధ్యపడుతుందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంటక ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని శివానగర్‌లో ఉన్న శివాలయం ప్రాంగణంలో శనివారం సంకారపు జయశ్రీ అధ్యక్షతన నిర్వహించిన చేనేత కులాల ఐక్యవేదిక సదస్సుకు కందికుంట ముఖ్యఅతిథిగా హాజరవగా ఐక్య చేనేత కులాల నాయకులు గజమాలతో సత్కరించి సన్మానించారు. అంతకుముందు స్థానిక కదిరి గేట్ నుంచి వేదిక వరకూ వందలాది వాహనాలతో వేలాది మంది చేనేత ఐక్య కులాల నాయకులు ర్యాలీగా తరలివచ్చారు. కందికుంట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మన ఉనికిని, ఐక్యతను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని తెలిపారు. చేనేత ఐక్య కులాల వేదిక రాజకీయాలకు అతీతంగా మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇకపై 6 నెలలకు ఓ సారి సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చించాలని తెలిపారు. ఐక్య చేనేత కులాల వారి సత్తా చాటినప్పుడే ప్రభుత్వం ద్వారా మనకు గుర్తింపు వస్తుందని, అప్పుడే మనకు రాజకీయ స్థానం లభిస్తుందని తెలిపారు. చేనేతలు ఏమీ ఆశించరని తమ వత్తిని బాగుపరిచేందుకే అహర్నిశలు కషి చేస్తారని తెలిపారు. ధర్మవరంలో చేనేతలను చైతన్య వంతులను చేసి రాజకీయంగా సుస్థిర స్థానాన్ని స్థాపించాలన్నదే తన అభిమతం అని తెలిపారు. ధర్మవరం టిడిపికి పెట్టని కోట అని వారు గుర్తు చేశారు. 2024లో ధర్మారంలో ఐక్య చేనేత కులాల వారు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఉంటే తప్పక గెలిచేవారని వారు స్పష్టం చేశారు. ధర్మవరంలో చేనేతలను ప్రజాప్రతినిధిగా చూడాలన్నదే కోరిక అన్నారు. కార్యక్రమంలో చేనేత ప్రముఖులు ఆనందప్రసాద్, గిర్రాజు రవి, పోలా ప్రభాకర్, గుద్దిటి రాము, గడ్డం శ్రీనివాసులు, పోలా ప్రభాకర్, పోలా వెంకటరమణ, గడ్డం పార్థసారథి, పరిసే సుధాకర్, బీరే గోపాలకృష్ణ, కృష్ణమూర్తి, జయశంకర్, పల్లెం వేణుగోపాల్, చింతా నాగరాజు, గుద్దుటి సోమదాస్, బీరే కేశవ, గిర్రాజు శశిధర్, కుండా చౌడయ్య, నీలూరి శ్రీనివాసులు, కోటం రవీంద్రనాథ్ బాబు, గిర్రాజ్ ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధికి అంధత్వం అడ్డుకాదు

మున్సిపల్ ఛైర్మన్ బలరామిరెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

అభివృద్ధికి అంధత్వం అడ్డుకాదని, మనోధైర్యంతో ముందుకు సాగితే విజయం దరిచేరుతుందని మున్సిపల్ ఛైర్మన్ బలరామిరెడ్డి తెలిపారు. లూయిస్ బ్రెయిలీ 216వ జయంతిని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని ఎంజిఎం పాఠశాల మైదానంలో అంధుల సంఘం ఆధ్వర్యంలో హిందూపురం నియోజకవర్గంతో పాటు పరిగి మండల పరిధిలో ఉన్న అంధులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి బాలరామిరెడ్డితో పాటు బాలకృష్ణ పిఎ బాలాజీ, ఎంఇఒ గంగప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధుల ఆరాధ్య దైవం, గురువుగా లూయిస్ బ్రెయిలీ గుర్తింపు పొందారన్నారు. అనంతరం నూతన క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం పాఠశాల పీడీ లోక్ నాథ్, సంఘం నాయకులు నాగప్ప, నాగరాజు, యలప్ప, శివాజీ, శంకరమ్మ పాల్గొన్నారు.

మున్సిపల్ ఛైర్మన్ బలరామిరెడ్డిని సన్మానిస్తున్న అంధుల సంఘం

విద్యార్థులు పోటీతత్వంతో చదవాలి : మంత్రి

ప్రజాశక్తి-పెనుకొండ

యుటిఎఫ్ సేవలు స్ఫూర్తిదాయక మని బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. పట్టణం లోని బాలికల హైస్కూల్లో శనివారం పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ యుటిఎఫ్ పదో తరగతి విద్యార్థుల కోసం మోడల్ పేపర్స్ తయారు చేసి ఉచితంగా అందజేయడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు పోటీ తత్వంతో చదవాలన్నారు. కూట మి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలన్నారు. కార్యక్ర మంలో యుటిఎఫ్ నాయకులు సుధాకర్, నారాయణస్వామి, రాంపురం సర్పంచి శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ సిద్దయ్య, పట్టణ కన్వీనర్ శ్రీరాములు, నాయకులు కేశవయ్య, వెంకటరాముడు పాల్గొన్నారు.

మోడల్ పేపర్లు అందుకున్న విద్యార్థులతో మంత్రి సవిత

ఎపి ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

ఎపి ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఎంవి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సవిత 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ 'బడి.. బాధ్యత.. భవిష్యత్తు' నినాదంతో సంఘాన్ని ముందు తీసుకెళ్లడం అభినందనీయం అన్నారు. కాడిశెట్టి శ్రీనివాసు లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని కోరారు. కార్యక్ర మంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.మారుతిప్రసాద్, పి.జయకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కె.క్రిష్టప్ప, విజయకుమార్ నాయక్, డివిజన్ నాయకులు ఎన్.శ్రీనివా సులు, ఎన్.విజయకుమార్, డి.శ్రీనివాసులు, హెచ్.బాబు, శివరాజ్, ఇ.సురేష్, ఆనందరాజు, శంకర్‌నాయక్, తబ్రేజ్, విశ్వనాథ్, వరప్రసాద్, గోవిందనాయక్, రామన్న, మహిళా ఉపాధ్యాయులు ఆర్.భారతి, ఆనందమ్మ, అనసూయమ్మ, యశోదమ్మ, రాధమ్మ, రాధిక, షహబాజ్‌బాను పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై అధికారులు చొరవ చూపాలి

ప్రజాశక్తి-బుక్కపట్నం

గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సమస్యలపై అధికారులు చొరవ చూపి పరిష్కరించాలని ఆర్డీవో సువర్ణ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించి అర్జీలు స్వీకరించారు. అనంతరం పాముదుర్తి, అగ్రహారం, కొత్తకోట గ్రామాల్లో పెండింగ్, కోర్టులో ఉన్న భూముల రికార్డులను పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. కృష్ణాపురం గ్రామంలో రహదారి సమస్య ఉండడంతో గ్రామంలోకి వెళ్లి రహదారిని పరిశీలించారు. ఆమె వెంట తహశీల్దార్ షాబుద్దీన్, డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

నంబులపూలకుంట : మండలంలోని వంకమద్ది గ్రామంలో ఎంపిపి ఈటే రాము అధ్యక్షతన తహశీల్దార్ దేవేంద్ర నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. దిగువపల్లె గ్రామ రైతులు సాగులో ఉన్న భూములకు డి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన తహశీల్దార్ 2012 అసైన్మెంట్ కమిటీలో ఈ భూములు అర్హత పొందలేదని, పట్టాలు ఇవ్వలేమని తెలిపారు. సదస్సులో సర్పంచి రాధమ్మ, ఆర్ఐ శ్రీధర్, విఆర్వోలు రఘు, అనూష, సర్వేయర్ ఉపేంద్ర, నాగేంద్ర పాల్గొన్నారు.

మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో సువర్ణ

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్మికులతో శనివారం నిర్వహించిన సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు పెడపల్లి బాబా, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి, సిఐటియు మండల కన్వీనర్ బాబా వలి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సమ్మె కాలంలో కార్మికులకు ఇచ్చిన హామీలు, జీవోలు అమలు చేయాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 10 తేదీ చేపట్టనున్న రిలే దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నగర పంచాయతీ కార్మికుల యూని యన్ నాయకులు చిన్న వెంకటేష్, ప్రసాద్, భాస్కర్, లక్ష్మీదేవి, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

'కిశోరి వికాసంతో' బాలికలకు బంగారు భవిష్యత్తు

ప్రజాశక్తి-కదిరి టౌన్

'కిశోరి వికాసం' కార్యక్రమం ద్వారా బాలికల బంగారు భవిష్యత్తుకి పునాదులు వేసినట్లు అవుతుందని ఐసిడిఎస్ సిడిపిఒ రాధిక అన్నారు. పట్టణంలోని బాలుర హైస్కూల్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సిడిపిఒ మాట్లాడుతూ బాల్య వివాహాలను నియంత్రించి వారిని చదువు దిశగా నడిపించడానికి ప్రతి గ్రామంలో మహిళా పోలీస్ కన్వీనర్‌గా కిశోరి బాలికల కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాల రవాణా, మాదక ద్రవ్యాలు ప్రపంచానికి సవాళ్లుగా నిలుస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు సరైన అవగాహన, సమిష్టి కృషి అవసరమన్నారు. పోక్సో చట్టం, మహిళల భద్రత, తదితర చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో లెక్చరర్ నాగ జ్యోతి, మహిళా పోలీస్ విజయలక్ష్మి, వెల్ఫేర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

గుడిబండ : స్థానిక ఎంజెపి పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ ఆధ్వర్యంలో కిశోరి వికాస శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఒ శాంతలక్ష్మి, ఎంపిడిఒ గంగాధర్ ముఖ్య అతిథులుగా హాజరై పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ దేవిబాయి, టీచర్ రూపా, రక్షిత, సంధ్య, మండలంలోని టీచర్లు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఒ రాధిక

జిల్లా సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకుల సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

గ్రామ సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకుల సంఘం జిల్లా కమిటీని శనివారం సంఘం గౌరవాధ్యక్షులు అల్లారెడ్డి, సాయినాథరెడ్డి, మానినేని శ్రీపతి ప్రకటించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు ఎ.లక్ష్మీనారాయణ, ఎం.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులుగా అంకె శ్రీధర్(ధర్మవరం మండలం రావులచెరువు గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్), ప్రధాన కార్యదర్శిగా ఓ.రామలింగ రాజు, కోశాధికారిగా వి.మోహన్, ఉపాధ్యక్షులుగా బి.విజయకుమార్, ఎ.వెంకటరెడ్డి, కార్యదర్శులుగా ఎస్.ఉమర్‌మాలిక్, కె.సందీప్, జి.శ్రీనివాసులు, సి.తిప్పేస్వామి, 13 మంది ఈసీ మెంబర్లుగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి హక్కుల కోసం పని చేస్తామన్నారు.

ఇంటర్ వర్సిటీ వాలీబాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

మండలంలోని జగరాజుపల్లిలో ఉన్న మంగళకర డిగ్రీ కళాశాల విద్యార్థిని వాలీబాల్ బాలికల విభాగంలో సౌత్ జోన్ పోటీలకు ఎంపికైంది. బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దివ్యశ్రీ బాలికల విభాగంలో ఎస్కేయూ యూనివర్సిటీ జట్టు తరఫున ఎంపికైంది. దివ్యశ్రీ ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకూ చెన్నైలో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొంటుందన్నారు. దివ్యశ్రీ ఎంపిక పట్ల మంగళకర విద్యాసంస్థల కరస్పాండెంట్ సురేష్ కుమార్, ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు ప్రకాష్, ఏవో జయచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ రమేష్‌బాబు, పిడి శ్రీనివాసులు, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

దివ్యశ్రీని అభినందిస్తున్న అధ్యాపక బృందం

కంది రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని కుణుతూరు, పోతుకుంట గ్రామాల రైతు సేవా కేంద్రాలను శనివారం ఏవో ముస్తఫా సందర్శించి కంది రైతుల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.7,550, బేరా మార్కెట్ ధర ఏది ఎక్కువ అయితే ఆ ధరతో ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కందులు కొనుగోలు చేస్తామ న్నారు. రైతులు తొందరపడి తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టా పాసు పుస్తకం, ఆధార్ లింక్ కలిగిన ఫోన్ నెంబర్ మొబైల్ తీసుకొని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలన్నారు.

రైతులతో సమావేశమైన ఏవో ముస్తఫా

9న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ నెల 9వ తేదీ పట్టణంలోని సిఎన్‌బి కళ్యాణ మండపంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్‌తో కలిసి జాబ్‌మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్దవైన 90 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. వివరాలకు 86884 66361 94904 42576 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌రావు, డోలా రాజారెడ్డి పాల్గొన్నారు.

8, 9న న్యాక్ బృందం పర్యటన

ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 8, 9 తేదీల్లో నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్) బృందం పర్యటిస్తుందని ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతులు, బోధన, పరిశోధన, వంటి అంశాలతో పాటు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటుం దన్నారు. కావున ఈ కళాశాలలో విద్య పూర్తి చేసుకుని వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఈ నెల 8వ తేదీ కళాశాలలో హాజరు కావాలని కోరారు.

అనాథ పిల్లలకు ఉచిత విద్య, హాస్టల్

ప్రజాశక్తి-గాండ్లపెంట

మండలంలో ఏ గ్రామంలోనైనా తల్లిదండ్రులు లేని పిల్లలు ఉంటే ఉచితంగా విద్య, హాస్టల్ సౌకర్యం కల్పిస్తామని కేరళ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ జోసెఫ్ తెలిపారు. స్థానిక కేరళ మోడల్ పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. కరస్పాండెంట్ జోసెఫ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని వక్తలు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మూడు నెలలకు ఓ సారి సమావేశం కావాలన్నారు. విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న ఉపాధ్యాయురాలు సుకన్య

సైన్స్ ఫేర్‌లో రాష్ట్రస్థాయి గుర్తింపు

ప్రజాశక్తి-పరిగి

మండలంలోని ధనాపురం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు సుకన్య ప్రదర్శించిన 'వ్యర్థాలతో పర్యావరణ పరిరక్షణ ప్రాజెక్టు'కు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించినట్లు ఆమె ఓ ప్రకటనలో తెలిపారు. పుట్టపర్తిలోని సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో సైన్స్ ఉపాధ్యాయురాలు సుకన్య 'స్థిరమైన పర్యావరణం' ప్రాజెక్టను నమూనాను ప్రదర్శిం చారు. ఇది ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపిక కావడతో ఆమె డిఇఒ నుంచి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు. సుకన్యను హెచ్‌ఎం జ్యోతిర్మయి, ఉపాధ్యయ బృందం అభినందించారు.

బాల్య వివాహాల నియంత్రణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

డివిజన్ పరిధిలో ఎక్కడా కూడా బాల్యవివాహాలు జరగకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. పట్టణంలోని ఆర్డీవో సమావేశ భవన్‌లో శనివారం బాల్య వివాహ నిరోధక చట్టం, నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ బాల్య వివాహం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. బాల్య వివాహాలను ఆపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో సిడిపిఒ లక్ష్మీ, డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలపై మరోసారి విచారణ

ప్రజాశక్తి-చిలమత్తూరు

పంచాయతీ కార్యదర్శి రామ్లానాయక్‌పై వచ్చిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో శనివారం స్థానిక గ్రామపంచాయతీలో డిఎల్‌పిఒ శివనారాయణరెడ్డి విచారణ చేపట్టారు. రెండు రోజుల క్రితం చాగలేరు, మరసలపల్లి పంచాయతీలోల విచారణ చేపట్టగా ప్రాథమికంగా ఎలాంటి అవినీతి జరగలేదని తెలుస్తున్నా మరోసారి చిలమత్తూరు పంచాయతీలో విచారణ చేపట్టారు. ఏడాది కాలంలో అయిన బిల్లుల వివరాలు సేకరించి వాటి ఎం బుక్‌లను డిఎల్‌పిఒ కార్యాలయం తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. రికార్డులన్నీ పూర్తిగా పరిశీలించిన తర్వత వివరాలు వెల్లడిస్తామని డిఎల్‌పిఒ తెలిపారు. విచారణలో ఈఓఆర్‌డి ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా నిలవాలని హెచ్‌ఎం మేరీ వరకుమారి తెలిపారు. పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మహిళా టీచర్లు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎంతో పాటు మహిళా ఉపాధ్యాయులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర, సేవలను కొనియాడారు.

తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-తలుపుల

స్థానిక జీవనజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో శనివారం ఎంపిపి మహమ్మద్‌రఫీ అధ్యక్ష తన ఎంపిడిఒ రామనాయక్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని వారి వారి నివేదికలను చదివి వినిపించారు. సమవేశంలో వైస్ ఎంపిపి ఓబులేశ్వరమ్మ, మేజర్ పంచాయతీ సర్పంచి పల్లె శ్రీలత, ప్రభుత్వ వైద్యులు అల్తాఫ్, ఎంఇఒ వెంకట్రాముడు, ఐసిడిఎస్ సూపర్వైజర్ దీప, వ్యవసాయ అధికారి షాదబ్, ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ జయలక్ష్మి, హౌసింగ్ అధికారి భానుప్రకాష్, వెలుగు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

మెగా క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కొత్తచెరువు

సంక్రాంతి సెలవులు పురస్కరించుకుని మండల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా క్రికెట్ టోర్నీ పోస్టర్‌ను శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ఆవిష్కరించారు. టోర్నీ ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని, టోర్నీ విజేత జట్టుకు రూ. 50 వేలు, రన్నర్స్ జట్టుకు రూ. 25వేల నగదు, ట్రోఫీలు అందజేస్తామని అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్, సెక్రటరీ రాజీవ్ తెలిపారు.

పిహెచ్‌సి తనిఖీ

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి పిహెచ్‌సిని శనివారం డిఎంహెచ్ఒ డాక్టర్ ఫైరోజ్‌బేగం సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్యసేవలు, ల్యాబ్ పరీక్షలు, ఆసుపత్రిలో ప్రసవాలు, వ్యాధి నిరోధక టీకాలపై అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే వ్యాధిగ్రస్తులకు అందించే సేవలతో పాటు ఆసుపత్రి అభివృద్ధికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ జ్యోత్స్న, మునిచంద్రిక, స్టాఫ్ నర్స్ అరుణ, ఫార్మాసిస్టు నాగవేణి, పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ ఫైరోజ్‌బేగం

'న్యూతనోత్సాహం'..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఈ వారంలో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టాం. అనేక ఆశలతో ఉత్సహపూరిత వాతావరణంలో ఈ వేడుకలు జరిగాయి. ప్రజల జీవితాల్లో మార్పు సంగతి ఎలాగున్నా వ్యాపారాలు కొన్ని మాత్రం బాగా జరిగాయి. అందులో ప్రధానంగా మద్యం వ్యాపారం పెద్దఎత్తున జరిగింది. రూ.21 కోట్ల వ్యాపారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జరిగింది. ఇక హోటళ్లు, బేకరీల సంగతి కూడా అదే తీరున సాగింది. ప్రత్యేక కార్యక్రమాల పేరుతో కొన్ని చోట్ల ఈవెంట్స్ నిర్వహణ కూడా కోట్లలోనే సాగింది. ప్రతి అంశాన్ని వ్యాపారమయంగా మార్చుకునే పద్ధతి ఈ నూతన సంవత్సర వేడుకల్లో సాగిందని చెప్పవచ్చు. హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీ ప్రత్యేక ఆఫర్లు పెట్టి మరీ వినియోగదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేశాయి.

తాడిపత్రిలో మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి స్వయంగా తాడిపత్రి పట్టణంలో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల్లో మహిళలు, యువత పాల్గొన్నారు. మొత్తంగా కొత్త సంవత్సరం వేడుకలు వ్యాపారుల్లో ఉత్సహాన్ని నింపింది. కోట్లాలోనే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా టర్నోవర్ జరిగింది. ఇదే సందర్భంలో ఈ వేడుకలు కూటమి నేతల్లో అగ్గి రాజేసింది. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి చేపట్టిన కార్యక్రమాలను హైదరాబాద్‌లోని మహిళా బిజెపి నాయకులు తప్పుబట్టారు. ఆ మరుసటి రోజే ఆయనకు సంబంధించిన బస్సులు రెండు దగ్ధమయ్యాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకులే తగులబెట్టారని ఆరోపించారు. ఇది వివాదానికి దారి తీసింది. ఆ తరువాత బిజెపి నాయకులు దీనిపై ప్రతి స్పందించడంతో ఇరువురి మధ్య రాజకీయ వేడిని రాజేసింది. నూతన సంవత్సరం ఆరంభంలోనే కూటమిలో కుంపటిని రాజేసింది. దీని వెనుక కాంట్రాక్టు సమస్యలు కూడా అంతర్లీనంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇవి మరింత దూరం పోతాయా అంతటితోనే ఆగిపోతాయా అన్నది చూడాల్సి ఉంది.

శనివారం నాడు ఒక కాంట్రాక్టర్ ఆత్మహత్య పెద్ద చర్చనీయాంశం అయ్యింది. అనంతపురం నగరంలో జనార్ధన్‌రెడ్డి అనే కాంట్రాక్టర్ అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కాంట్రాక్టర్లను కలచివేసింది. గడిచిన కొంత కాలంగా కాంట్రాక్టర్ల పరిస్థితి దయనీయంగా ఉంది. చేసిన పనులకు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ, అంతకు మునుపు ప్రభుత్వ హయాంలోనూ చేసిన పనులకు కొన్ని బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. అవి ఎంతటికీ క్లియర్ అవలేదు. అప్పులు చేసిన పనులు చేసిన కాంట్రాక్టర్ల పరిస్థితి దయనీయంగా మారింది. బ్యాంకుల్లో సైతం అప్పులు పెరుకుపోయి భారమై ఆత్మహత్య చేసుకునే వరకు వచ్చింది. ఇది జనార్ధన్‌రెడ్డి ఒక్కరిదే కాదని, అందరి పరిస్థితి ఇదే రకంగా ఉందని కొంత మంది కాంట్రక్టర్లు జనర్ధాన్‌రెడ్డి ఆత్మహత్యను చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా నిర్దిష్ట సమయంలో బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. ఇప్పటి వరకు రైతు ఆత్మహత్యలు ప్రధానంశాలుగా జిల్లాలో ఉండేవని, ఇప్పుడు కాంట్రాక్టర్లవి మొదలయ్యాయని చెబుతున్నారు. గడిచిన ఐదేళ్లలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు చేపట్టినవి, అంతకు మునుపు ఆర్‌అండ్‌బి పనులు చేసినా అనేక బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీరందరూ కూడా బిల్లులు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వీటికి ఏ రకమైన పరిష్కారం చూపుతుందో చూడాల్సి ఉంది.

నేరాలు ఘోరాలు

పేకాట జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలోని రూకలపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 9 మందిని శనివారం పట్టుకున్న ట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు చేసి రూకలపల్లి శివారులో పేకాట ఆడుతున్న హిందూపురం పట్టణానికి చెందిన ఏడుగురు, పరిగి మండలానికి చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో ఆరుగురు పారిపోయారని తెలిపారు. వారి నుంచి రెండు బైక్‌లు, రూ. 65 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

గాండ్లపెంట : మండలంలోని మల్లమీదపల్లి పంచాయతీలోని బనాన్‌చెరువుపల్లి గ్రామ శివారులో శుక్రవారం పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్లు ఎఎస్ఐ రంగ తెలిపారు. సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న 8మందిని అరెస్టు చేసి 7 సెల్‌ఫోన్లు, రూ. 27,380 నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ తెలిపారు.

పుట్టపర్తి రూరల్ : నల్లచెరువు బాలేపల్లితండా గ్రామ శివారులో పేకాట స్థావరంపై నల్లచెరువు ఎస్ఐ సిబ్బందితో దాడులు చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 2,800, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జూదరులపై కేసు నమోదు చేశామన్నారు. అంతేకాక జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.

ఆటో ఢీకొని గొర్రెలకాపరికి గాయాలు

ప్రజాశక్తి-అగళి

మండలంలోని పి.బ్యాడిగిర గ్రామంలో శనివారం సాయంత్రం ఓ ఆటో ఢీకొనడంతో నాలుగు గొర్రెలు మృతి చెందడంతో పాటు గొర్రెల కాపరి తీవ్రంగా గాయపడ్డాడు. గొర్రెలకాపరి గిరీష్ గొర్రెలను మేపుకొని బ్యాడిగిర గ్రామం వెళ్తుండగా ఆటో వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో నాలుగు గొర్రెలు మృతి చెందగా పది గొర్రెలు గాయపడ్డాయి. గిరీష్ తలకు తీవ్ర గాయం కావడంతో 108 ద్వారా తుమకూరు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ వీరేష్, ఎఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భార్య, కుమార్తె మిస్సింగ్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి-గాండ్లపెంట

భార్య, మూడేళ్ల కూతురు కనపడడం లేదని ఓ భర్త శనివారం ఫిర్యాదు చేసినట్లు జమేదారు రామ్మోహన్ తెలిపారు. వివరాలు.. కె.శ్రీనివాసులు, కె.రోజా దంపతులు కదిరి రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లిలో నివాసం ఉంటున్నారు. వారికి మూడేళ్ల కూతురు భవ్య ఉంది. రోజా మండలం లోని కటారుపల్లి రైతుసేవా కేంద్రలో ఎంపిఇఒగా పని చేస్తుండేది. ఈ క్రమంలో గత శుక్రవారం శ్రీనివాసులు తన ద్విచక్ర వాహనంపై భార్య, కుమార్తెలను తీసుకెళ్లి కటారుపల్లి రైతు సేవా కేంద్రం వద్ద దింపి వెళ్లాడు. ఆ తర్వాత నుంచి వారిద్దరూ కనపడకుండా పోయారని, ఆమె మొబైల్ ఫోన్ కూడా పని చేయడం లేదని భర్త ఆవేదన వ్యక్తం చేశాడు. శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇసుక లారీ సీజ్

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ లారీని సీజ్ చేసినట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. కదిరి-హిందూపురం ప్రధాన రహదారిపై సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా కదిరి వైపు నుంచి గోరంట్ల వైపు వెళ్తున్న లారీని ఆపి తనిఖీ చేయగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తేలడంతో సీజ్ చేశామ న్నారు. లారీ డ్రైవర్‌ను అదుపులో తీసుకొని విచారించగా అతడు కర్నాటకలోని బాగేపల్లికి చెందిన మధు అని, లారీ ఓనర్ శ్రీనాథ్‌తో కలిసి కడప జిల్లా గండి వద్ద ఉన్న ఓ చెరువులో అక్రమంగా ఇసుకను లోడ్ చేసుకుని కర్నాటకలోని గ్రామాల్లో అధిక ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపాడన్నారు. లారీ డ్రైవర్ మధు, ఓనర్ శ్రీనాథపైకేసు నమోదు చేసి 18 టన్నుల ఇసుకతో పాటు లారీనీ సీజ్ చేసినట్లు తెలిపారు.

నాటుసారా తయారీపై ఉక్కుపాదం

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

జిల్లాలో నాటుసారా తయారీపై ఉక్కుపాదం మోపినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా అధికారులు తెలిపారు. పుట్టపర్తి ఎక్సైజ్ సిఐ నాగరాజు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అందిన సమాచారం మేరకు శనివారం నల్లమాడ మండలంలోని రెడ్డికుంట తండాలో నాటుసారా తయారీ స్థావరంపైప దాడులు చేసి 150 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారన్నారు. ఎవరైనా నాటు సారా తయారు చేసినా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఉమా మహేశ్వరరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా ఊట ధ్వంసం

ప్రజాశక్తి-నంబులపూలకుంట

మండలంలోని నల్లగుట్టపల్లి తండా శివారులో శనివారం 300 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ వలిబాషా తెలిపారు. తండా సమీపంలో నాటుసారా తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడులు చేసి నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం ద్రావకం, 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు రమేష్‌నాయక్ పరారీలో ఉన్నాడని, అతడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐతో పాటు కానిస్టేబుల్ జనార్ధన్‌రెడ్డి, హోంగార్డులు కుమార్‌బాబు, రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ గోపి, ముక్తియార్ బాషా, తదితరులు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తనకల్లు

స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ప్రజాశక్తి 2025-క్యాలెండర్‌ను ఎస్ఐ గోపి, కేంద్ర హోం అ ఫైర్స్ కమిటీ మెంబర్ డాక్టర్ ముక్తియార్ బాషా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి బిజి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సోంపాల్యం నాగభూషణ, సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు బాగేపల్లి చలపతి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, జనసేన ఎంపిటిసి అమర్‌కార్తికేయ, జనసేన మండల కన్వీనర్ కెవి.రమణ, మాజీ ఎంపిపి భూక్యా హరినాయక్, వార్డు మెంబర్ తీరుపల్లి దామోదర్, రైతు సంఘం నాయకులు వివి.రమణ, ఒంటెద్దు వేమన్న, చంద్రప్ప, పాత్రికేయుడు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభలకు తరలిన ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

కాకినాడలో జరుగుతున్న యుటిఎఫ్ రాష్ట్రస్థాయి స్వర్ణోత్సవ మహాసభలకు శనివారం కదిరి నుంచి 50 మంది యుటిఎఫ్ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. వారు మాట్లాడుతూ 'అధ్యయనం-అధ్యాపనం-సామాజిక స్పృహ' సిద్ధాంతాలతో పాటు హక్కులు, బాధ్యతలు సమానంగా భావించి పని చేస్తున్న ఏకైక సంఘం యుటిఎఫ్ అన్నారు. వెళ్లిన వారిలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి, జిల్లా నాయకులు అజమ్‌బాషా, మల్లికార్జున, సునీల్‌కుమార్ ఉన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభలకు వెళ్లేందుకు రైల్వేస్టేషన్‌లో ఉన్న ఉపాధ్యాయులు

కళాశాలల్లో 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం'

కొత్తచెరువులో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-కొత్తచెరువు

జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకాన్ని శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డితో కలిసి ప్రారంభించారు. అంతకుముందు వారికి ఎన్‌సిసి క్యాడెట్లు, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 6,200 మంది విద్యార్థులకు భోజనం అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులను గౌర విస్తూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం వారు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో డిఇఒ జి.కృష్ణప్ప, డివైఈఓ రఘునాథరెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, తహశీల్దార్ నీలకంఠారెడ్డి, ఎంపిడిఒ నటరాజు, ఎంఇఒ జయచంద్ర, ప్రిన్సిపల్ జ్యోతిర్మత, అధ్యాపకులు రవీందర్‌రెడ్డి, నారాయణస్వామి, చంద్రమౌళి, టిడిపి టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ సర్పంచి మాణిక్యంబాబా పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఇంటర్ విద్యార్థులకు వరం లాంటిదని పట్టణంలోని మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు తెలిపారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ఎంఇఒ గోపాల్‌నాయక్‌తో కలిసి విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రశాంతి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శైలజ, నాయకులు డోలా రాజారెడ్డి, పాలెం జనార్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లేపాక్షి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఎంఇఒ-1 నాగరాజు, టిడిపి మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి అనంద్, లెక్చరర్లు, విద్యార్థి సంఘం నాయకులు అభి, ఉపాధ్యాయులు దావూద్, విద్యార్థులు పాల్గొన్నారు.

తలుపుల : స్థానిక జూనియర్ కళాశాలలో ఎంపిడిఒ రామునాయక్, ఎంఇఒ వెంకట్రాముడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపల్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : విద్యార్థుల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'డొక్కా సీతమ్మ' మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆర్డీఓ వివిఎస్.శర్మ తెలిపారు. పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఆర్డీవో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఎంఇఒ ఓబులరెడ్డి, ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వర ప్రసాద్‌తో కలిసి పిల్లలకు భోజనం వడ్డించారు. అనంతరం వారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎంఎస్.ప్రశాంత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రామరాజు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఇఒ రమణప్ప, హెచ్ఎం రమాదేవి, టౌన్ సిఐ శివరాముడు, నాయకులు మనోహర్, జయప్ప, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

చిలమత్తూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక కూటమి నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అంజనప్ప, సీనియర్ నాయకులు బాలాజీ, నందీశప్ప, బయపరెడ్డి, అశ్వర్థప్ప, మల్లికార్జున, నరేంద్ర, ప్రవీణ్ కుమార్, జనసేనా చిన్న ప్రవీణ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

గుడిబండ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించినట్లు ఆసుపత్రి కమిటీ మాజీ ఛైర్మన్ శివకుమార్, లింగాయత్ జిల్లా అధ్యక్షులు దుర్గేష్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, నాయకులు మంజునాథ్, లక్ష్మీనరసప్ప, ఎంపిటిసి సభ్యులు వనజ శ్రీధర్, భీమరాజు, షబ్బీర్, శ్రీరామప్ప పాల్గొన్నారు.

తాడిమర్రి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల స్థల దాత ఎర్రగంగు వెంకటేశు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఒ రంగారావు, ఎంఇఒలు కృష్ణమోహన్, వెంకటేష్, ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు ఆదినారాయణచౌదరి, నాగభూషణ, లెక్చరర్లు, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, ఎంఇఒ గంగప్ప ప్రారంభించారు. నాయకులు విద్యార్థులకు భోజనం వడ్డించారు. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెట్టప్ప, అమరనాథ్, భాస్కర్, ప్రియా గంగాధర్, దుర్గా నవీన్, శ్రీధర్, ఆదినారాయణ, బాషా, అన్వర్, తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

చిలమత్తూరులో భోజనం వడ్డిస్తున్న టిడిపి నాయకులు

ధర్మవరంలో..

కదిరిలో..

వైసిపి కార్యకర్తకు పరామర్శ

కార్యకర్తను పరామర్శించి సహాయం అందిస్తున్న వేణురెడ్డి

హిందూపురం : మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు మోతుకపల్లికి చెందిన వైసిపి సీనియర్ కార్యకర్త అశ్వర్థ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న నాయకులు శనివారం ఆయన్ను పరామర్శించారు. వైసీపీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి తదితరులు అశ్వర్థ నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యానికి తనవంతుగా సాయం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ఎ.శివ, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, నవీన్ రెడ్డి, సతీష్ రెడ్డి, గోవిందప్ప, వెంకటేష్, రామకృష్ణ, మురళి, రామాంజినేయులు, ఆదినారాయణ, మధు పాల్గొన్నారు.

సకాలంలో సర్వేలు పూర్తి చేయండి

ప్రజాశక్తి-హిందూపురం

మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీల్లో జరుగుతున్న సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ఏవో సుధీర్ పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. శనివారం వివిధ సర్వేలపై జిల్లా కలెక్టర్ విసి నిర్వహించి, సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, సర్వేలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఈవో ఆర్‌డి శివకుమార్‌తో పాటు పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

.సమావేశంలో మాట్లాడుతున్న ఎఓ సుధీర్

పిల్లల్లో సృజనాత్మకత ఉంటేనే సమగ్రాభివృద్ధి

బుక్కపట్నం : పిల్లల్లో సృజనాత్మకత ఉంటేనే సమగ్రాభివృద్ధి సాధ్యమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కౌశల్యాసాయి తెలిపారు. స్థానిక 3వ అంగన్వాడీ సెంటర్‌లో శనివారం అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు, టీచర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకత, శారీరక, మేధో, భాషాభివృద్ధి ఉంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పిల్లల ప్రోగ్రెస్, పిల్లల టాలెంట్‌ను తల్లిదండ్రులకు తెలియజేసి, పిల్లల యాక్టివిటీని వివరించారు. కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్యగౌడ్, మహిళా పోలీస్ విమల పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

శింగనమల : మండల కేంద్రంలోని చెరువు కట్టపై వెలసిన దుర్గా ఆంజనేయ స్వామి ఆలయాల్లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. రాత్రి గుర్తు తెలియని దుండగులు సుమారు కిలో వెండితోపాటు అమ్మవారి పంచలోహాల విగ్రహాన్ని అపహరించుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మహిళలు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తలుపుల

స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం ప్రజాశక్తి-2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మహిళలు మాట్లాడుతూ కర్షకులు, కార్మికులు, రైతుల పక్షాన పని చేస్తున్న ఏకైక దినపత్రిక ప్రజాశక్తి అన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ అందంగా డిజైన్ చేశారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లీలావతి, రామంజులమ్మ, దస్తగిరమ్మ, వెంకటేశ్వరమ్మ, తస్లీమ్, షహనాజ్, పాత్రికేయుడు వేంపల్లి బాదుల్లా పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం ప్రజాశక్తి 2025-క్యాలెండర్‌ను టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రాధా న్యత ఇస్తూ క్యాలెండర్‌ను అందంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ప్రజాశక్తి దినపత్రిక నిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తూ ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో బసప్ప, సాయిప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-తలుపుల

మండలంలోని పెద్దన్నవారిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణుడి ఆలయానికి శనివారం కాంగ్రెస్‌పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నచ్చు బాలకృష్ణ యాదవ్ వారి అమ్మ నచ్చు పాపులమ్మ పేరు మీద రూ. 10 వేలు అందజేశారు. భవిష్యత్తులో ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రామకృష్ణయాదవ్, సదాయాదవ్, ఉమాపతియాదవ్, చెన్నారెడ్డి యాదవ్, తదితరులు పాల్గొన్నారు

ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

ప్రజాశక్తి-ఓబులదేవరచెరువు

మండలంలోని భవిత సెంటర్‌లో శనివారం ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. అతిథులు మాట్లాడుతూ బ్రెయిలీ ప్రాముఖ్యతను వివరించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆర్‌డిటి సంస్థలో ఉన్న అంధ విద్యార్థులు పదో తరగతి పరీక్షలను స్వతంత్రంగా రాసి ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, బిస్కెట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నిర్మల, పుష్పలత, ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయుడు అతావుల్లా, ఐఆర్‌పిలు నరసింగబాబు, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌టిఎ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను శనివారం డిఇఒ కార్యాలయంలో డిఇఒ కృష్ణయ్య ఆవిష్కరించారు. డిఇఒ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో వైఎస్ఆర్‌టిఎ నాయకుల కృషి ప్రశంసనీయమన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పివి. రమణారెడ్డి, ఇంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, జంషీద్, గంగాధర్‌రెడ్డి, శివయ్య, రవీందర్‌రెడ్డి, జమీర్‌అలీ, సునీత, ప్రతాప్‌రెడ్డి, జయరామిరెడ్డి, కేశవరెడ్డి, కేశవ పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు